జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 6-5-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 330 పేజీలు: 4 వెల: రూ.7





# రిమ్స్‌లో ఉద్యోగం..
# క్లినిక్‌లో సేవలు!

✳ ఇదేమిటని వైద్యులు ప్రశ్నిస్తే నా ఇష్టం అనే సమాధానం ✳ ఉదయం ఎఫ్ఆర్ఎస్ వేసి.. ఆ తర్వాత క్లినిక్‌కు ఉడాయింపు ✳ పేషెంట్లు వచ్చారని.. ఆమెకు సిబ్బంది ఫోన్ చేస్తే రిమ్స్‌కు రాక ✳ లేకుంటే సొంత క్లినిక్‌లోనే ఉద్యోగం ✳ ఎవరైనా నిలదీస్తే తనకు రిమ్స్ ఉన్నతాధికారులు తెలుసని రుబాబు ✳ ఇది ఓ కాంట్రాక్టు ఆడియోమేట్రీషన్ బాగోతం

(బేరాలో ఇటీవల కొనుగోలు చేసిన యంత్రం ఎందుకు పనిచేయడం లేదు.. ఈ యంత్రాన్ని ఎంత మొత్తానికి కొనుగోలు చేశారు.. ఏ మేరకు అక్రమాలు జరిగాయి.. ఆడియోమేట్రీషన్ పాత్ర ఏమిటన్న దానిపై మరిన్ని కథనాలు 'జాతీయ వార్త'లో త్వరలో..)

**శ్రీకాకుళం, మే 5 (వార్త):**
శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని సర్వజనాసుపత్రి (రిమ్స్)లో కాంట్రాక్టు పద్ధతిలో రెండేళ్ల నుంచి ఈఎన్‌టీ విభాగంలో ఆడియోమేట్రీషన్‌గా పనిచేస్తోంది. ఆమెకు నగరంలోని అంబేడ్కర్ జంక్షన్ వద్ద ఓ ప్రైవేట్ క్లీనిక్ ఉంది. ఆమె రిమ్స్‌కు ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ పనిచేయాల్సివుంది. అయితే తొమ్మిది గంటలకు వచ్చి ఎఫ్ఆర్ఎస్ వేసి కొద్దిసేపు ఉండి ఆ తర్వాత సొంత క్లీనిక్‌లో సేవలు అందిస్తోందన్న విమర్శలు ఉన్నాయి. రోగులు ఉంటే ఉదయం పూట ఉంటోంది. మధ్యాహ్నం రిమ్స్‌కు డుమ్మా కొడుతోందని తోటి సిబ్బంది గుసగుసలాడుతున్నారు. దీంతో చెవులకు సంబంధించిన వ్యాధులతో పరీక్షలు చేయించుకునేవారు ఇబ్బందులు పడుతున్నారు. మరో విషయమేమిటంటే రోగులు ఆమె ఉన్న విభాగం(బేరా)కు పరీక్షల కోసం వస్తే మిషన్ పనిచేయడం లేదని, అక్కడున్న సిబ్బందితో చెప్పిస్తోందని, తన ప్రైవేట్ క్లీనిక్ వస్తే ట్రీట్‌మెంట్ బాగుంటుందని చెబుతోందని కొందరు రోగులు చెబుతున్నారు. రోగుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులో కొంత కమీషన్‌ను సిబ్బందికి ముట్టచెబుతోందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆమెకు డైస్ (జిల్లా బాల భవిత శిక్షణ కేంద్రం)లో ఉన్న కొందరు వ్యక్తుల అండదండలు కూడా పుష్కలంగా ఉండడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోంది. ఎఫ్ఆర్ఎస్ వ్యవహారం బయటకు పొక్కకుండా ఆమె సంబంధిత అధికారులను మేనేజ్ చేస్తోందని, ఎవరైనా వైద్యులు ఈ విషయమై ఆమెను నిలదీస్తే తనకు ఆసుపత్రిలోని పెద్దలతో సత్సంబంధాలు ఉన్నాయని, తనను ఎవరేం చేయలేరని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తుండడంతో తమకెందుకులే అని వారు సైలెంట్ అవుతున్నారట. ఈమె వ్యవహారంపై కొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుసుకుని, వారిపైనే తిరిగి డైస్‌లో ఉన్న ఓ వ్యక్తి అండదండలతో కంప్లయింట్ ఇస్తోంది. ఆమె తన ఛాంబర్ అయిన ఆడియోమెటరీ రూమ్‌లో కాకుండా డైస్‌లోనే ఎక్కువగా ఉంటోంది. ఆడియోమెటరీ గదికి ఎప్పుడూ తాళాలు వేసి ఉండడం వల్ల చెవి వ్యాధినిర్ధారణ చేసుకోకుండా రోగులు వెనుదిరుగుతున్నారు. తన చాంబర్‌లో కాకుండా ఆమె డైస్‌లోనే ఎందుకు ఉంటోందో ఆ పెరుమాళ్‌కే ఎరుక. ఏదేమైనప్పటికీ ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో పాటు ఈఎన్‌టీ విభాగం అధికారులు..
ఆడియోమేట్రీషన్ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తే నిజనిజాలు బయటకు వెలువడే అవకాశం ఉంది.





## చిన్నారులు హర్షిత, వర్షిత ఆలోచనకు సలాం



**శ్రీకాకుళం, మే 5(వార్త):** చిన్నారులు హర్షిత, వర్షితల ఆలోచనకు సలాం అని సంఘ సేవకులు, సామాజిక కార్యకర్త, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మార్కెటింగ్ చైర్పర్సన్ ఉర్లం శివతేజ పట్నాయక్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి వి.విజయ్‌కుమార్ కుమార్తెలు హర్షిత, వార్షితలు సోమవారం స్థానిక గొంటి వీధిలో నిరుపేదలకు అన్నవితరణ కార్యక్రమం చేపట్టారు. చిన్నారులు, నైట్ షెల్టర్ బాధితులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌కు 154 వినతులు

**శ్రీకాకుళం, మే 5(వార్త):** జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజల నుండి 154 విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి పారదర్శకమైన విచారణ జరిపి, నిర్ణీత సమయంలో అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా క్రింది స్థాయి అధికారులను కాకుండా స్వయంగా ఉన్నతాధికారులే క్షేత్రస్థాయికి వెళ్లాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అందిన ప్రతి అర్జీకి సత్వర న్యాయం చేకూర్చడమే లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తోందని ఆయన తెలిపారు.

**ఐదు ల్యాప్‌టాప్‌ల పంపిణీ..**

డిగ్రీ ఆపైన చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా, వయో వృద్ధుల



సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐదు ల్యాప్ టాప్ లు, ఒక టచ్ ఫోన్ ను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇవి వారు చదువులు మరింత రాణించడానికి తోడ్పడతాయని కలెక్టర్ ఆకాంక్షించారు.



## మృతుల కుటుంబాలకు శివాజీ పరామర్శ

**మందస, మే 5(వార్త):** మందస మండలంలోని లొహరిబంద పంచాయతీ గొల్లలపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు నర్తు గున్నమ్మ, ఎల్.కొత్తూరు గ్రామానికి చెందిన అందాల జానకిరావు కుటుంబాలను మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ పరామర్శించారు. మృతుల కుటుంబాలను ఓదార్చి, ధైర్యానిచ్చారు. ఆయనతో పాటు తెలుగు దేశం పార్టీ నాయకులు జీకేనాయుడు, దాసరి తాతారావు, లబ్బ రుద్రయ్య బమ్మిడి కర్రియ్య, ముడిమించి నవీన్ కుమార్, మండల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ శ్రామికుల చెంతకు ఉపాధ్యాయులు

**-ప్రభుత్వ పాఠశాలల్లో**

**విద్యార్థులను చేర్పించాలని విజ్ఞప్తి**

**పలాస, మే 5(వార్త):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు చెంతకు చేరుకొని బ్రాహ్మంతర్ల ఉపాధ్యాయుల బృందం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటూ విజ్ఞప్తి చేశారు. సోమవారం బ్రాహ్మతర్లాలోని ఉపాధిహామీ పథక సిబ్బందికి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలంటూ బ్రాహ్మణతర్లా హైస్కూల్ ఉపాధ్యాయులు వినూత్న ప్రచారం నిర్వహించారు. ఈ ఏడాది పది, ఇంటర్ సాధారణ విద్యార్థులతో అసాధారణ, అద్భుతమైన ఫలితాలు సాధించి ఉన్న ఊరిలో ప్రభుత్వ స్కూల్, కాలేజీ వద్దనుకుని డబ్బులు పెట్టి బయటకు వెళ్లాలనుకునే తల్లిదండ్రులు, విద్యార్థులు ఒకసారి ఆలోచించండి లేనిపోని గొప్పలకు పోయి అప్పులుపాలు కావొద్దు ఆపై తిప్పలు పడొద్దు అంటూ వినూత్నంగా సోమవారం నాడు పలాస మండలం లోని బ్రాహ్మణతర్లా - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రచారం నిర్వహించారు. హైస్కూల్ ప్లస్ బాలికల జూనియర్ కళాశాలలో, ఆరు నుంచి పదో తరగతికి కొత్త అడ్మిషన్లు కోసం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని బ్రాహ్మణతర్లా గ్రామంలోని జెంగం చెరువులో



జరుగుతున్న ఉపాధి హామీ పథక సిబ్బంది వద్దకు వెళ్లి వినూత్నంగా అవగాహన కల్పించడం కోసం మైకు ద్వారా ప్రచారాన్ని నిర్వహించారు. ఆధునిక సాంకేతిక ఐఎఫ్పి ప్యానల్ తరగతి గదులు, అటల్ టింకరింగ్ ప్రయోగశాల, విశాలమైన క్రీడా మైదానం, ఆంగ్ల మాధ్యమం విద్యతో పాటు.. ఉచితంగా యూనిఫామ్, బెల్ట్ , షూ, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, డిక్షనరీ, పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని, నాణ్యమైన బోధన అందించే సుశిక్షితులైన ఉపాధ్యాయులు కేవలం ప్రభుత్వ పాఠశాలకు మాత్రమే సాధ్యమని వారికి వివరించిరు. ఈ ఏడాది ఫలితాల కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్వీ. రమణారావు, ఉపాధ్యాయ సిబ్బంది ఏ.ఈశ్వర రావు, ఏ.మధుబాబు, కొయ్యల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య ఉంటే సంప్రదించాలి




**పలాస, మే 5(వార్త):** తాగునీరు సమస్య ఉంటే నేరుగా తనని సంప్రదించాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్)కార్యక్రమం లో ఆస్థి పన్ను పేరు మార్పు, జనన, మరణ సర్టిఫికెట్లు, వితంతు పెన్షన్లు, త్రాగునీటి కొరకు పలు సమస్యలపై మొత్తం 11 దరఖాస్తులు వచ్చేయని వెల్లడించారు. అందులో జనన, మరణ సర్టిఫికెట్లు కొరకు-4, పెన్షన్ లు కొరకు-3, ఆస్థి పన్ను పేరు మార్పు కొరకు-2 మరియు త్రాగునీటి కొరకు-2 దరఖాస్తులు అందినవట్లా చెప్పారు. ముఖ్యంగా మంచినీటి కొరకు ప్రజలు ఎవరూ ఇబ్బంది పడవలసిన అవసరం లేదని, ఎవరికైనా త్రాగునీటి సమస్య వస్తే తనను నేరుగా సంప్రదించ వచ్చని మున్సిపల్ కమిషనర్ తెలియజేసారు.

## నరసన్నపేటలో నేడు న్యాయ విజ్ఞాన సదస్సు



**శ్రీకాకుళం, మే 5(వార్త):** మే డే వారోత్సవాలలో భాగంగా కార్మికులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తామని నరసన్నపేట సివిల్ జడ్జి ఎస్.వాణి తెలిపారు. సోమవారం ఆమె స్థానిక న్యాయస్థానంలో మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో కార్మికుల పాల్గొని వారి సమస్యలు తెలియజేయాలని కోరారు. కార్మికులకు ఉండే హక్కులను వారికి తెలియజేస్తామని ఆమె స్పష్టం చేశారు

# కార్పొరేట్ విద్యాసంస్థల ఫ్లెక్సీలు తొలగించండి

**పలాస, మే 5(వార్త):** పలాస మున్సిపాలిటీలోపలు ప్రైవేట్ విద్య సంస్థలు నిబంధనలు బేఖాతరు చేస్తున్నాయని, విచ్చలవిడిగా విద్య సంస్థల పబ్లిసిటీ కొరకు అతికించిన ఫ్లెక్సీలు తొలగించాలని పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు కు ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ రవి మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యులు విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే శ్రీ చైతన్య నారాయణ, భాష్యం, ఎస్సార్ కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు ముందస్తుగా అడ్మిషన్లు చేస్తున్నారని మండిపడ్డారు .అడ్మిషన్లతో పాటు మరోవైపు విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలను వేల రూపాయలకు అమ్ముతూ తల్లితండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ పుస్తకాలు యూనిఫాము షూ టై బెల్ట్



రకరకాల వస్తువులు విద్యాసంస్థలలో వేల రూపాయలకు అమ్ముతున్నారని పేర్కొన్నారు, ఒక విద్యాసంస్థలతో అనుమతి తీసుకొని రెండు మూడు విద్యాసంస్థలు నడుపుతున్నారని తెలిపారు, జిల్లాలో చాలా విద్యాసంస్థలకు అనుమతులు లేకపోయినా నడుపుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.అనుమతులు లేకుండా హాస్టల్లో అధ్య భవనాలలో నిర్వహిస్తున్నారని తెలిపారు,, ఇంటర్మీడియట్ విద్యార్థులకు సెలవు దినాలలో ఫస్ట్ ఇయర్ పూర్తిచేసుకున్న వారికి సెకండియర్ తరగతులు నిర్వహిస్తున్న ఆర్ఐఓ వారిపైన ఏం మాత్రం చర్యలు తీసుకోకుండా ఉన్నారని పేర్కొన్నారు తక్షణమే కళాశాలలో నిర్వహిస్తున్న వాటిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు, జిల్లాలో ఆర్ఐఓ డీఈవో స్పందించి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థల పైన ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు పాటించకుండా లక్షల రూపాయలు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కే సాయి, చైతన్య, జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం బస్ స్టేషన్‌కు 20 సీలింగ్ ఫ్యాన్లు అందజేత



**శ్రీకాకుళం, మే 5(వార్త):** శ్రీ కౌశిక్ జ్యూయలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల. సాంబమూర్తి శ్రీకాకుళం బస్ స్టేషన్ లో ప్రయాణికుల సౌకర్యార్థం 20 సీలింగ్ ఫ్యాన్లను శ్రీకాకుళం జిల్లా ప్రజా రవాణా అధికారి ఏ.విజయ్ కుమార్‌కి సోమవారం కాంప్లెక్స్ ఆవరణలో అందజేశారు. కార్యక్రమంలో ఎస్.కె జువెలరీ మేనేజింగ్ డైరెక్టర్ కిషన్ మోహన్ కుమార్, జ్యువెలరీ స్టోర్స్ మేనేజర్ దానవేందర్, శ్రీకాకుళం-1, 2వ డిపో మేనేజర్లు అమరసింహుడు, రవిశంకర్ శర్మ, అసిస్టెంట్ మేనేజర్లు రమేష్, గంగరాజు, బస్ స్టేషన్ మేనేజర్ ఎంపీ రావు, సుమన్, రాజు, శ్రీను సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవాడ-విశాఖ విమాన సేవలు 1 నుంచి పునఃప్రారంభం




**శ్రీకాకుళం, మే 5(వార్త):** విజయవాడ-విశాఖ పట్నం మధ్య ఉదయపు విమాన సర్వీసులను జూన్ 1వ తేదీ నుండి తిరిగి ప్రారంభించనున్నట్టు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కింజారపు రామ్మోహన్ నాయుడు గారు వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖపట్నం నగరం నుండి రాజధాని విజయవాడ ప్రాంతం మధ్య విమాన సర్వీస్ తిరిగి ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత షెడ్యూల్ ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలిగించేలా రూపొందించబడిందని తెలిపారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ %ూూ=% విమానం విమానం విజయవాడ నుండి ఉదయం 7:15 గంటలకు బయలుదేరి, ఉదయం 8:25 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది అని. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం నుండి ఉదయం 8:45 గంటలకు బయలుదేరి, ఉదయం 9:50 గంటలకు విజయవాడకు చేరుకుంటుంది అని తెలిపారు. ప్రాంతీయ విమాన కనెక్టివిటీని బలోపేతం చేయడం, అభివృద్ధి చెందుతున్న నగరాల మధ్య వేగవంతమైన రవాణా సౌకర్యాన్ని కల్పించడం తమ మంత్రిత్వ శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ కీలక సర్వీసును తిరిగి అందుబాటులోకి తీసుకురావడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు

**మందస, మే 5(వార్త):** మందసలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి జె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు సూర్యోదయ స్కూల్ ఉపాధ్యాయుడు కె.ధర్మారావు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయం పాఠకులు, స్థానికులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## గుజరాత్‌లో జనసేన సభ్యత్వ నమోదు



**మందస, మే 5(వార్త):** గుజరాత్ వలస వెళ్ళిన ఓటర్ల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని స్థానిక జనసేన నాయకులు చేపట్టారు. జనసేన సేవా ట్రస్ట్ కచ్ గుజరాత్ అధ్యక్షుడు మూగి వేణుబాబు ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యత్వాలు నమోదు చేసుకున్న జనసైనికులకి, వీర మహిళలకి కిట్లు పంపిణీతో పాటు ప్రమాద బీమా గురించి వివరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రిషి వడ్డీ, రాజేష్, జల్దీ బాల, కోనేరు ధర్మారావు, జోగారావు, సోమేశ్వరరావు, మధు, అశ్విన్, చలం, కుమార్, సింహాచలం, సుధీర్, సుజాత, రాఖీ, ఊర్మిలమ్మ, జయలక్ష్మి, దాసరి లక్ష్మి, కాస కృష్ణవేణి, పావని, లక్ష్మి పాల్గొన్నారు.



## సముద్ర కోత ప్రాంతాల వద్ద రక్షణ గోడ

**శ్రీకాకుళం, మే 5(వార్త):** శ్రీకాకుళం రూరల్ మండలం కుందువానిపేట ఇండ్లు పట్టాలు కోసం, పెద్దగనగళ్ల వాని పేట వద్ద కోతకు గురవుతున్న ప్రాంతాలను మరమ్మతులు చేయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ కలిసి వినతిపత్రం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై చర్చించేందుకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్యను పరిష్కరించే మార్గాన్ని చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద గనగలవానపేట వద్ద సముద్రం అలలు తాకిడికి కోతకు గురవుతుందని దీనికి రక్షణ గోడ నిర్మించేందుకు ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, దాన్ని పరిశీలించి జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారని, దానికి చర్చించేందుకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తో సమావేశమయ్యానని, ఆ రక్షణ గోడ నిర్మాణం చేపడితే మత్స్యకారులు గ్రామాలు సురక్షితమవుతాయని, తెలిపారు. అదేవిధంగా కుందువానిపేట ఇండ్ల పట్టాల కోసం చర్చించడం జరిగింది తెలిపారు.

## రక్తదానంపై అపోహాలు వీడండి



**శ్రీకాకుళం, మే 5(వార్త):** యువత రక్తదానంపై అపోహాలు వీడి రక్తదానం చెయ్యాలని రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్ మోహన రావు సోమవారం పిలుపునిచ్చారు. నగరంలో ఒక మహిళకు స్త్రీలకు సంబంధించిన శస్త్రచికిత్స అవసరం రాగా, రక్తం తక్కువ కారణంతో శస్త్రచికిత్స వాయిదాపడుతూ వచ్చిందని, అందుకు రక్త నమూనాలో అతి తక్కువగా దొరికే ఎబి నెగెటివ్ కావడమేనన్నారు. ఈ రోజు నగరానికి కొల్ల. లక్ష్మణ రావు ముందుకు వచ్చి రక్తాన్నందించి శస్త్రచికిత్సకు వెసులుబాటు కల్పించారని, ఆయనెప్పుడు రక్తదానం చేయటానికైనా సిద్ధమనటం హర్షణీయమన్నారు. ముఖ్యంగా పత్రికా ప్రతినిధులు ప్రచురిస్తున్న కారణంగా కొంత మంది యువతలోనైనా మార్పు తీసుకువస్తున్నారని అందుకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. రక్తదాత కొల్ల. లక్ష్మణ రావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ ప్రతినిధి నంది. ఉమా శంకర్ అందించిన సమాచారం మేరకు వచ్చానని, ఇప్పటివరకు తొమ్మిది సార్లు రక్తమందించానన్నారు. ఎవరికి అవసరమున్నా ఎబి నెగెటివ్ కొరకు నన్ను సంప్రదించవచ్చని, ప్రతీ మూడునెలకు రక్తదానం చేస్తానన్నారు. అనంతరం రక్తదాతకు రెడ్ క్రాస్ ప్రతినిధుల బృందం, లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మార్కెటింగ్ చైర్పెర్సన్ ఉర్లం శివతేజ పట్నాయక్ లు ప్రశంసాపత్రంతోపాటు, బంగారు పతకాన్ని అందించారు. కార్యక్రమంలో రక్తదాత కొల్ల లక్ష్మణ రావు, రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రం మేనేజర్ అయేషా బేగం, ఎపిఆర్వో నంది ఉమాశంకర్, బి.జగదీష్ పాల్గొన్నారు.

## జిల్లుండలో టీడీపీ నూతన కార్యవర్గ ఎన్నిక

**మందస, మే 5(వార్త):** మందస మండలంలోని జిల్లుండ పంచాయతీకి సంబంధించి తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు జరిగాయి. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీషమ్మ ఆదేశాల మేరకు జిల్లుండ పంచాయతీలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన అధ్యక్షతన పార్టీ సంస్థ గత ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్యోధన మాట్లాడుతూ పార్టీ సంస్థ గత ఎన్నికల నియామకం విధివిధానాలు ఎన్నికల ప్రక్రియ పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించాలని పార్టీ కోసం సమయం కేటాయించి, పనిచేసి మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కమిటీ లో వయస్సు కులము తో పాటు మహిళలు,యువతకు సమాన ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. జిల్లుండ పంచాయతీ అధ్యక్ష, కార్యదర్శులుగా కొర్రాయి బాలక్రిష్ణ, పొందర గంగాధరరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులతో మండల పార్టీ అధ్యక్షుడు భావన దుర్యోధన ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో తమిరి భాస్కరరావు, రట్టి లింగరాజు, దుంకురు తిరుపతి, రాజాన మహేష్, తమ్మినేని ధనుంజయ, దేబాసిస్ పండా, మంగళ పాత్రో, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండ



**-పంటనష్టాన్ని త్వరితగతిన అంచనా వేయాలని అధికారులకు ఆదేశం**

**- పిడుగుపాటుతో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకుంటాం**

**-మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**శ్రీకాకుళం, మే 5(వార్త):** రాష్ట్ర వ్యప్తంగా ఆదివారం అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసి వారికి అన్ని విధాల ఆదుకుంటోంది. విపత్తుల సమయాల్లో వారికి అండగా నిలిచి వారికి సహాయాన్ని అందించి ఆర్థికంగా ఆదుకుంటోందని పేర్కొన్నారు. అధికారులకు తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. నష్టపోయిన రైతాంగానికి రానున్న రోజుల్లో ప్రత్యామ్నాయ పంటలు వేసకునే విధంగా అధికారులు రైతులకు సూచనలు అందించాలి ఆదేశించారు. పిడుగు పాటుకు గురై మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండాగా ఉంటుందని, వివిధ జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆయా జిల్లాలో జరిగిన పంటనష్టాల వివారలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యాన వన పంటలు, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు

**- ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి**

**-ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి 45 వినతులు**



**శ్రీకాకుళం, మే 5(వార్త):** ప్రజా ఫిర్యాదులు స్వీకరణ పరిష్కారం కార్యక్రమంలో వచ్చే ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తూ జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు 45 మంది ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ,నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా అర్జీ దారులు తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి అధికారులు ఆదేశించారు. ఈ క్రమంలో నడవలేని వృద్ధులు, వికలాంగుల వద్దకు జిల్లా ఎస్పీ వెళ్లి వారి సమస్యలు తీసుకొని సమస్యలు పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపిస్తాను అని భరోసా కల్పించారు.పిర్యాదులు వివరాలు మొత్తం 45 పిర్యాదులు స్వీకరించగా అందులో కుటుంబ సమస్యలు, మోసపూరితమైన ఆస్తి తగాదాల, సివిల్ ఇతరత్రా అంశాలపై స్వీకరించాను. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కెవి రమణ పాల్గొన్నారు.

## కంబాలరాయుడుపేటలో నేటినుంచి పాండురంగ ఆలయ వార్షికోత్సవం

**పలాస, మే 5(వార్త):** వజ్రపుకొత్తూరు మండలం కంబాల రాయుడుపేట గ్రామంలో శ్రీ పాండురంగ స్వామి దేవస్థానం 67 వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 6 నుంచి 8 వరకు మూడు రోజులపాటు కల్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ , శ్రీ పాండురంగ సోదర సంఘం అధ్యక్షులు తోలాడ , గురునాథం, సంఘ కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు ఆదివారం తెలియజేశారు .ఈనెల 6 నుంచి మూడు రోజులపాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమాలు తిలకించేందుకు, భక్తులు అదే సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున గ్రామానికి చెందిన యువకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ గ్రామానికి చెందిన అనేకమంది ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాలకు వెళ్లిన న్యాయవాదులు, బిలాయ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు , ఆర్మీ అసోసియేషన్, విశాఖపట్నం డాక్టర్లు , టీచర్స్ ,బిల్డర్స్ , సేఫ్టీ ఆఫీసర్స్ ,సివిల్ కాంట్రాక్టర్లు , కాండ్లా ఉద్యోగులు, బ్యాంకు మేనేజర్లు , అలాగే జీఎస్టీ కమిషనర్ అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సంఘం అధ్యక్షులు తోలాడ గురునాథం కార్యదర్శి దవులపల్లి రాజేష్ లు కోరారు.



# విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించండి




**శ్రీకాకుళం, మే 5(వార్త):** ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం పాత తాలూకా కేంద్రమైన శ్రీకాకుళం తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ అధ్యక్షతన ఉపాధ్యాయుల నిరసన కార్యక్రమం జరిగింది. ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. భానుమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వ విధానాలకి, నేటి ప్రభుత్వ విధానాలకి ఎటువంటి మార్పు లేదన్నారు. అధ్యక్షులు మదన్మోహన్ మాట్లాడుతూ “నేడు రాష్ట్రంలో విద్యారంగం తీవ్ర ఒత్తిడికి గురి అవుతున్నదని, ప్రభుత్వం మారినా విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదని, 117 జీవో రద్దు విషయములో ప్రభుత్వ పోకడలు 8 నుండి 9 రకాల పాఠశాలల ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్యకు తూట్లు పొడిచేవిధంగా ఉందన్నారు. 12వ పిఆర్సి కమిషన్ వెంటనే వేసి ఇంటీరియం రిలీఫ్ ప్రకటించాలని” ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.వి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ– “ప్రపంచ బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా నేటి ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పుతోందని, ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు.


జిల్లా కార్యదర్శి వి. నవీన్ కుమార్, దాసరి రామ్మోహనరావు, సిహెచ్ త్రినాధరావు తదితరులు మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ “మెమోరాండం” ను శ్రీకాకుళం తహసిల్దారు ఎస్.గణపతిరావుకి సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా శాఖ కార్యదర్శులు దాసరి రామ్మోహనరావు, పి.నవీన్‌కుమార్, ఎపిటిఎఫ్ బాధ్యులు సదాశివుని శంకరరావు, సిహెచ్ త్రినాధరావు, ఆర్వీఎస్ ప్రసాద్, డి.మోహనరావు, వి.రామారావు, ఎం.వేణుగోపాల్, ఎం.రామకృష్ణ, ఆర్ జానకిరావు, బి.కృష్ణారావు, కె. గురుమోహన్ ప్రసాద్, జి.వేణుగోపాల్, ఎస్. తారకేశ్వరరావు, బి.రజిని, ఎస్ శంకరరావు, ఎం.గోవిందరావు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం కార్పొరేషన్‌లో కలకలం

* ఉడా అధికారులపై అవినీతి ఆరోపణలు
* ముగ్గురిపై శాఖాపరమైన విచారణ ప్రారంభం
* ఇలిసుపురం రోడ్డులో నాసిరకం నిర్మాణాలే కారణం




**శ్రీకాకుళం, మే 5 (వార్త):** శ్రీకాకుళం నగరంలో చేపట్టిన రోడ్డు విస్తరణ, మౌలిక సదుపాయాల పనుల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. చిన్నబజార్ నుండి ఇలిసుపురం వరకు చేపట్టిన రోడ్డు వెడల్పు, సిమెంట్ కాంక్రీట్ పనులు, మురుగునీటి కాలువల నిర్మాణంలో అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆ పనులు అప్పట్లో ఉడా ప్రస్తుతం వి.ఎం.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పనులు జరిగిన సమయంలో సంబంధిత చీఫ్ అకౌంట్ అధికారిణి విజయభారతి, క్వాలిటీ కంట్రోల్ సెల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏవి రమణారావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి శ్యాంసుందర్ లు అవినీతికి పాల్పడ్డారని ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. అప్పటి ఉడా (పట్టణాభివృద్ధి సంస్థ)లో ముఖ్య ఖాతాల అధికారిగా విజయభారతి బాధ్యతలు



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

MA&UD Department- VMRDA- Visakhapatnam - Allegations of irregularities in the execution of work "Widening and providing VDF Cement Concrete and construction of Storm Water Drains for Chinna Bazaar-Illisipuram Road of Srikakulam Town executed by Smt D. Vijaya Bharathi, the then Chief Accounts Officer(VUDA), VMRDA, Visakhapatnam - Departmental Proceedings under Rule-20 of the Andhra Pradesh Civil Services (Classification, Control and Appeal) Rules, 1991 – Article of Charges - Issued.

MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (VIG.I) DEPARTMENT

G.O.RT.No. 392 — Dated: 05-05-2025

Read the following:-

1. From the GA(V&E) Department, VR No.67(C.No.904/V&E/E2015),dt. 4-11-2015.
2. From VMRDA, Visakhapatnam, Rc.No.14037/3/2018-ADMIN-VMRDA/A1 (549996), Dated:04.12.2024.
3. G.O.Rt. No.388 MA&UD (Vig.I) Dept., Dt: 05.05.2025.

ORDER:

It is proposed to hold an enquiry against Smt D. Vijaya Bharathi, the then Chief Accounts Officer(VUDA), VMRDA, Visakhapatnam in accordance with the procedure laid down in Rule 20 of the Andhra Pradesh Civil Services (Classification, Control and Appeal) Rules, 1991.

2. The statement of articles of charges and statement of imputations of misconduct and misbehaviour in respect of which the inquiry is proposed to be held is set out in the enclosed Annexures- I. A list of documents by which and a list of witnesses by whom, the articles of charges proposed to be sustained are also enclosed in Annexures-II & III.

3. Smt D. Vijaya Bharathi, the then Chief Accounts Officer(VUDA), VMRDA, Visakhapatnam is directed to submit her written statement of defense within (15) days from the date of receipt of this order.

4. Smt D. Vijaya Bharathi, the then Chief Accounts Officer(VUDA), VMRDA, Visakhapatnam is informed that an inquiry will be held only in respect of those articles of charges as are not admitted. She should, therefore, specifically admit or deny each article of charge.

5. Smt D. Vijaya Bharathi, the then Chief Accounts Officer(VUDA), VMRDA, Visakhapatnam is further informed that if she does not submit her written statement of defence on or before the date specified in para (3) above, further action will be processed based on the material available.

నిర్వర్తించారు. ఆమెతో పాటు మరో ఇద్దరు ఇంజనీర్లు కూడా తమ పదవులను దుర్వినియోగం చేశారని, అక్రమ లావాదేవీలకు పాల్పడ్డారని, అలాగే లెక్కల్లో అవకతవకలు, నిధులను తప్పుగా చూపించడం, వాటిని మళ్లించడం వంటి ఆర్థికపరమైన అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ నియమావళి, 1991లోని రూల్-20 ప్రకారం ఆమెతో సహా ముగ్గురిపై శాఖాపరమైన విచారణ ప్రారంభించారు. ఈ విచారణలో అధికార దుర్వినియోగం ఆర్థికపరమైన అక్రమాల ఆరోపణలపై లోతుగా దర్యాప్తు చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా సోమవారం జీవో 389, 391, 392 పేరిట మూడు వేర్వేరు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో అధికార యంత్రాంగం పనితీరుపై, రాజకీయ నాయకుల జోక్యంపై ఈ ఘటన అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఒకవైపు అభివృద్ధి పనులు జరుగుతున్నప్పటికీ, మరోవైపు వాటిలో అవినీతి ఆరోపణలు రావడం ప్రభుత్వ పాలనా విధానాలపై విమర్శలకు తావిస్తోంది. ఈ శాఖాపరమైన విచారణ ఎంతవరకు నిష్పక్షపాతంగా జరుగుతుంది, దోషులుగా తేలిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనే విషయాలు రానున్న రోజుల్లో చూడాల్సి ఉంది. ఈ అంశం శ్రీకాకుళం రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ముఖ్యంగా శ్రీకాకుళం నగరపాలక సంస్థలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.




## ప్రభుత్వ ఐటీఐ స్థలం
# కబ్జాకు యత్నం

* అడ్డుకున్న ప్రిన్సిపాల్, సిబ్బంది
* కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు
* గతంలో కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
* 22ఏలో చేర్చాలన్న గత ఆర్డీవో
* పట్టించుకోని రెవెన్యూ అధికారులు
* స్థలం కబ్జా కాకుండా చూడాలంటున్న విద్యార్థులు, సిబ్బంది

**శ్రీకాకుళం క్రైం, మే 5(వార్త):** పలాసలో గల డాక్టర్ వి.కణితీస్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల స్థలాన్ని ఇద్దరు వ్యక్తులు సోమవారం కబ్జా చేసి పునాదులు వేసేందుకు సిద్ధమయ్యారు. జేబీసీ, ట్రాక్టర్ పెట్టి చదును చేస్తుండగా, సమాచారం తెలుసుకున్న ప్రిన్సిపాల్ పైల జవహర్ సంఘటన స్థలానికి చేరుకొని అడ్డుకున్నారు. దీంతో వీరిద్దరూ ప్రిన్సిపాల్‌పై తిరగబడ్డారు. దీంతో ప్రిన్సిపాల్ కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే పలాస తహశీల్దార్ పి.కళ్యాణ్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు దృష్టికి తీసుకువెళ్లేందుకు సిద్ధమయ్యారు. సూదికొండకు వెళ్లే రహదారిలో ఉన్న ప్రైవేటు ఐటిఐ కళాశాలను మాజీ ఎం.పి డాక్టర్ కణితి విశ్వనాథం 25 సెప్టెంబరు 2010లో ప్రభుత్వానికి ధారాదత్తం చేశారు. దానికి ముందు అప్పటి తహశీల్దార్ సహకారంతో సర్వే చేయించి నాటి నివేదికలు ఆధారంగా సర్వే నెం.232/2ఎ3లో మూడు ఎకరాల 27 సెంట్లు భూమి, కోట్లాది రూపాయలు విలువ చేసే భవనాలను ఉచితంగా ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటుకు అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డికి అప్పగించారు. ఈ ప్రాంతంలో ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా సాంకేతిక విద్య అందించాలనే ఉద్దేశంతో 1980లో (ప్రైవేటు ఐటిఐ కళాశాలను స్థాపించి కాలక్రమంలో కోట్లాది రూపాయలు విలువైన భూములను, భవనాలను ఉచితంగా ప్రభుత్వానికి అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. డాక్టర్ కణితి విశ్వనాథం ఆధీనంలో ఐటిఐ కళాశాల ఉన్నంత వరకు అటు వైపు చూసేందుకు సాహసించని భూబకాసురులు ఆ భూములు ప్రభుత్వం చేతుల్లోకి వెళ్లిన క్షణం నుంచి కబ్జాకు యత్నించారు. ఐటిఐకి సెలవు దినాలలో, సిబ్బంది లేని సమయం చూసుకొని భూబకాసురులు ప్రభుత్వ ఐటిఐ స్థలాలను ఆక్రమించుకునేందుకు ఉపక్రమించారు. తప్పుడు పత్రాలతో తప్పుడు సర్వే నెంబర్లుతో ఇప్పటికే కొంత భాగం ఆక్రమించుకున్నారు. ఇదే విషయమై గతంలో ప్రిన్సిపాల్ పైల జవహర్ గతంలో కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు కూడా చేశారు. అప్పటి టెక్కలి ఆర్.డి.వో కిశోర్ ఐటిఐ స్థలాన్ని పరిశీలించి పలాస సర్వేయరు చేత సర్వే చేయించి ప్రభుత్వ భూముల్లో కలిపేందుకు 22ఎలో చేర్చాలని ఆదేశించారు. అయితే సర్వేయరు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం, ఆర్డీవో బదిలీ కావడంతో ఆ ప్రతిపాదన మూలన పడింది. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు స్పందించి ఉచితంగా కోట్లాది రూపాయలు స్థలాలను ప్రభుత్వానికి ధారాదత్తం చేసిన డాక్టర్ కణితి విశ్వనాథం ఆశయాలను నేరవేర్చాలని ఐటిఐ సిబ్బంది, ప్రజలు కోరుతున్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టి సారించి ఐటిఐ స్థలం చుట్టూ కంచె ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, సిబ్బంది కోరుతున్నారు.

## నేర పరిశోధనలో ఫోరెన్సిక్
# ఆధారాలు సేకరణే కీలకం

* భౌతిక ఆధారాలు సేకరణలో నిబంధనలు పాటించాలి * ఆధునిక శాస్త్రీయ ప్రమాణాలతో కేసులు దర్యాప్తు
* ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి * పోలీసు అధికారులకు శిక్షణ






**శ్రీకాకుళం క్రైం, మే 5(వార్త):** ముఖ్యమైన కేసుల దర్యాప్తునకు నేర పరిశోధనలో సేకరించిన ఫోరెన్సిక్ ఆధారాలే కీలకం అని, ఆ దిశగా నేర స్థలం పరిశోధనలో అనుసరించవలసిన విధి విధానాలు తూచా తప్పకుండా పాటించాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి దర్యాప్తు అధికారులకు సూచించారు. సోమవారం నుంచి 10వ తేదీ వరకు రాష్ట్రంలోని 26 జిల్లాల పోలీసు యూనిట్లలో ఫోరెన్సిక్ నిపుణులచే దర్యాప్తు అధికారులు, ప్రభుత్వాస్పత్రి వైద్యులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా సోమవారం శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం రూరల్ మండలం మునసబుపేటలోని గాయత్రీ విద్యా సంస్థలో ఏఎస్ఐ నుంచి డీఎస్పీ స్థాయి అధికారి వరకు, ప్రభుత్వాస్పత్రి వైద్యులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, నిర్వహణ, చైన్ ఆఫ్ కస్టడీ మార్గదర్శకాలు, నేర పరిశోధనలో అనుసరించవలసిన విధి విధానాలు, ఆధునిక శాస్త్రీయ ప్రమాణాలు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి పర్యవేక్షణలో ఫోరెన్సిక్ నిపుణులచే శిక్షణ ఇస్తున్నారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని డిజీపీ హరీశ్ కుమార్ గుప్తా సోమవారం మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం నుంచి వర్చువల్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేర స్థలం పరిశోధనలో దర్యాప్తు అధికారులు ఆధారాలు సేకరించవలసిన సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. నేరం జరిగిన చోటుకు పోలీసులు ఏ విధంగా రక్షణ కల్పించాలి, నేర స్థలంలో డి.ఎన్.ఏ.,రక్త నామోనాలు, మానవ అవయవాలు, వెంట్రుకలు,నార్కోటిక్స్, మత్తు పదార్థాలు ,వివిధ రకాల విషాలు, ఆడియో, వీడియో, వివిధ పత్రాలు,భౌతిక సాక్ష్యాధారాలను ఏవిధంగా సేకరించాలి, ప్యాకింగ్, నిల్వ, భద్రపరచడం, లెటర్ ప్రిపేర్, ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి నివేదికను వారంలోనే పొందే విధానం, కోర్టుకు తీసుకెళ్లే సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు అనే అంశాలపై వర్క్ షాప్ లో ప్రముఖ ఫోరెన్సిక్ నిపుణులు తో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. నేరస్తులకు కోర్టుల్లో శిక్షలు పడితేనే నేరాలు తగ్గుతాయన్నారు. ఆ దిశగా అత్యంత అధునాతన శాస్త్రీయ ప్రమాణాలు, పద్ధతులు అందిపుచ్చుకుని కేసులు దర్యాప్తు చేపట్టి కేసులు విచారణ ప్రారంభమైన సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో దోషులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మారుతున్న పరిస్థితులు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతిలో కేసులు దర్యాప్తు ఉండాలన్నారు. దర్యాప్తు అధికారులకు ఫోరెన్సిక్ భౌతిక ఆధారాలు సేకరణలో పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలన్నారు. నేర స్థలం పరిశోధనలో ప్రతీ ఆధారం కీలకం అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, డీఎస్పీలు సి.హెచ్. వివేకానంద్,.వి.వెంకట అప్పారావు,మంగళగిరి, విశాఖపట్నం ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నిపుణులు వి.ప్రశాంతి, జి.గోపాల్ కృష్ణ, ఎల్.ఊహ, ఎస్ నల్లిని, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నాగ భూషణ, సుశీల, ప్రభుత్వాస్పత్రి వైద్యులు, సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## తప్పుడు సమాచారంతో..
# తప్పుదోవ పట్టిస్తున్నారు

* అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అసిస్టెంట్ టౌన్ ప్లానింగ్ సెక్రటరీ * స్పందనలో న్యాయవాది అప్పలనాయుడు ఫిర్యాదు

**శ్రీకాకుళం, మే5 (వార్త):** గుడివీధి సచివాలయం అసిస్టెంట్ టౌన్ ప్లానింగ్ సెక్రటరీ పి.జీవన్ కుమార్ అక్రమ భవన నిర్మాణాలకు ప్రోత్స హిస్తున్నాడని, నగరపాలక సంస్థ అధికారులకు తప్పుడు సమాచారంతో తప్పు దోవ పట్టిస్తున్నాడని న్యాయవాది పి.అప్పలనాయుడు సోమవారం జడ్పీలో నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అసిస్టెంట్



టౌన్‌ప్లానింగ్ సెక్రటరీ పి.జీవన్ కుమార్ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించి డబ్బును గుంజుతున్నాడన్నారు. ఆయనపై నగరపాలక సంస్థ అధికారులకు గతంలో పలుమార్లు ఫిర్యాదులు వెళ్లినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గుడి వీధిలో గల ఓ అక్రమ భవన నిర్మాణంలో కొమ్ముకాస్తున్నాడన్నారు. దీనిపై పలు పత్రికల్లో కథనాలు కూడా వచ్చాయన్నారు. తక్షణం విచారణ చేపట్టి అసిస్టెంట్ టౌన్‌ప్లానింగ్ సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు చేశామన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక





## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**సరుబుజ్జిలి, మే 5(వార్త):** కరకవలస హైస్కూల్లో 2011బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు. 15ఏళ్ల క్రితం చదువుకున్న వారు సుదూర ప్రాంతాల్లో ఉన్నా ఈ కార్యక్రమానికి హాజరై స్నేహానికి ఉన్న విలువను చాటుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఆనాటి చదువులు నేర్పిన గురువులను శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో సురేష్, హరిబాబు, మధు, దుర్గభవాని, కుమారి, హేమలత, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# తాళభద్ర రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ గ్రీన్‌సిగ్నల్

**-ఫలించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కృషి**

**పలాస, మే 5(వార్త):** పలాస పట్టణానికి సమీపంలోని తాళబద్ర గ్రామస్థుల చిరకాల కోరిక నెరవేరబోతోంది. ఎప్పటినుండో ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బంది పెడుతున్న తాళబద్ర రైల్వే గేట్ స్థానంలో సుమారు 50 కోట్ల వ్యయం తో విశాఖపట్నం - భువనేశ్వర్ రైల్వే లైన్ పైన రోడ్డు ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణానికి రైల్వే శాఖ పచ్చ జెండా ఊపింది . ఈ బ్రిడ్జి నిర్మాణానికి గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 శాతం నిధులతో తో పూర్తి చేయాల్సి ఉండగా, గత ఐదు సంవత్సరాలు నిధులు వెచ్చించకపోవడంతో ఆ పనులు ముందుకు సాగలేదు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రత్యేక చొరవ తీసుకుని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి పరిస్థితి వివరించి నిధుల కొరత కారణంగా నిలిచిపోయిన ఈ ఆర్ఓబి ను 100% రైల్వే శాఖ నిధులతో నిర్మించేలా ప్రాజెక్ట్ మంజూరు చేయించారు. ఇటీవల నిలిచిపోయిన పలాస చిన్నబాడాం వద్ద ఆర్ఓబి నిర్మాణం కి కూడా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కృషితో నూటికి నూరు శాతం నిధులతో రైల్వే శాఖ చేపట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే స్ఫూర్తితో తాళబద్ర వద్ద కూడా ఓవర్ బ్రిడ్జి నిర్మాణ బాధ్యతను రైల్వే శాఖ తీసుకుంది. ఈ మేరకు రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫుంక్వాల్ తాజాగా కేంద్ర మంత్రికి లేఖ రాసారు. తాళబద్ర లెవెల్ క్రాసింగ్ (ఎంఎల్-372) వద్ద ఆర్ఓబి నిర్మాణ పనులు ఈ నెలలోనే టెండర్ల దశకు చేరనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన జనరల్ అరేంజ్‌మెంట్ డ్రాయింగ్ (జిఏడి)తో పాటు వివరణాత్మక అంచనా ఇప్పటికే ఆమోదం పొందినట్టు వెల్లడించారు. పలాస చుట్టూ ఉన్న రైల్వే గేట్ల వల్ల తరచూ ఏర్పడే ట్రాఫిక్ సమస్యలు, రెండు వంతెనలూ పూర్తి కాగానే తీరిపోయి, ప్రజలకు ప్రయాణం మరింత సులభతరం



అవుతుంది. ఈ విజయాల వెనుక కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అవిరళ కృషిని స్థానికులు ప్రశంసిస్తున్నారు. “రెండు వంతెనలు పూర్తైతే పలాస నగరానికి ...ఒక గొప్ప కానుక” అని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## శ్మశాన వాటికల అభివృద్ధికి రూ.65 లక్షలు

**పలాస, మే 5(వార్త):** శ్మశాన వాటికల అభివృద్ధికి రూ. 65.00 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో 15 వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో జరుగుతున్న స్మశాన వాటికల అభివృద్ధి పనులను సోమవారం తనిఖీ చేయడం జరిగింది. ఈ విషయమై కమిషనర్ మాట్లాడుతూ పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో 6 స్మశాన వాటిక లలో రూ 65.00 లక్షల తో అభివృద్ధి పనులను జరిపించుటకు ఉత్తర్వులు జారీ చేయబడినవి అని చెప్పారు. ఇందులో రూ. 15.00 లక్షలు అంచనా విలువతో ఉదయపురం స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేయబడినదని, మరియు రూ.15.00 లక్షలు అంచనా విలువతో సూది కొండ స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి కాబడినదని, పురుషోత్తపురం స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.15. 00 లక్షలు అంచనా విలువతోను, కాశీబుగ్గ 12వ వార్డులో గల స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 15.00 %ఎ%లక్షలు అంచనా విలువతో, కాశిబుగ్గ కేటీ రోడ్డు లో గల మైనారిటీ బరియల్ గ్రౌండ్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 7.50 అంచనా విలువతో, నీలాపురం బరియల్ గ్రౌండ్ లో హ్యాండ్ బోరు నిర్మాణానికి రూ. 2.00 లక్షలు అంచనా విలువతో టెండర్లు పూర్తికాబడినవని, పై పనుల నిర్మాణం త్వరలోనే ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# పాత శ్రీకాకుళంలో నేడు సిరిమాను ఉత్సవం



**శ్రీకాకుళం, మే 5(వార్త):** పాత శ్రీకాకుళంలోని ముత్యాలమ్మ అమ్మవారు, నక్క వీధి నూకాలమ్మ, సంతోషి మాత జంక్షన్ వద్ద ఉన్న దుర్గమ్మ, మావూరు వీధిలో ఉన్న పెద్దమ్మ తల్లి, కొత్తపేట వద్ద ఉన్న సన్నాల పోలమ్మ అమ్మవార్లకు సిరిమాను ఉత్స వం ఈ నెల 6న, అనుపు ఉత్సవం జూన్ 10న జరుగుతుందని నిర్వాహక కమిటీ తెలిపింది. ఈ సిరిమాను ఉత్సవం జిల్లా పరిషత్ నుండి దేశెల్ల వీధి, నక్క వీధి, దండి వీధి, సంతోషి మాతా జంక్షన్, మావూరు వీధి, కలక్టర్ బంగ్లా, హరిజన వీధి, బాదుర్లపేట, కొత్తపేట,కునుకుపేట వరకు వెళ్లి తిరిగి కుందనపుపేట మీదుగా జిల్లా పరిషత్ జంక్షన్ కు చేరుకుంటుంది. సిరిమాను ఊరేగింపు జరిగే ప్రాంతం సుమారు 2.5కిలోమీటర్ల పైగా సాగుతుంది. ఉత్సవ కార్యక్రమాలు తిలకించడానికి లక్షల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. చివరి అనుపు రోజున జూన్ 10న రెండు సిరిమానుల ఊరేగింపు చిన్న చిన్న వేషాలు, గరిడి, బ్యాండ్, మేళతాళాలతో అమ్మవార్ల ఊరేగింపు నిర్వహిస్తారు. లా ఆర్డర్, ప్రతి రోజు శానిటేషన్ జరపాలని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయడు, శాసనసభ్యులు గొండు శంకర్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పికి కమిటీ వారు అభ్యర్థించారు. జూన్ 11న సుమారు నాలుగు వేల కుటుంబాలు నిర్వహించే భోజన విందు కార్యక్రమానికి లక్షల సంఖ్యలో బంధుమిత్రులు హాజరు అవుతారని నిర్వాహకులు తెలిపారు. సమావేశంలో అధ్యక్షుడు డి పి దేవ్, ఎల్ రామలింగేశ్వర స్వామి, మావూరు శేఖర్, నక్క శంకర రావు, కల్లేపల్లి సోంబాబు, కర్రి రంగాజి దేవ్, దేశెల్ల గోవింద మల్లిబాబు, దండి రాజేంద్ర దేవ్, ముప్పన శ్రీనివాస రావు, గుంటముక్కల పాపారావు, దాసరి తిరుమలరావు, గంగు ఆదినారాయణ, సాదు గణేష్, మింగ్రాన రమేష్, అదపాక రాంబాబు, దాసరి తిరుమలరావు, సన్యాసి, గెంజి తాతారావు, గంగు పెద్దరమణ, నక్క రామరాజు, జినగం చిన్నారావు, పుల్లేటికుర్తి చంద్రశేఖరఆచారి , సాధు గణేష్ , కునుకు కోటేశ్వరరావు, గంగు రాజు, కోల మణిశేఖర దేవ్, అశ్వనీ కుమార్, నక్క రవికుమార్, లోకనాథం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్స్ పరిష్కరించండి



**పలాస, మే 5(వార్త):** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం పలాస తహసిల్దార్ టి కళ్యాణ్ చక్రవర్తికు ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బల్ల సుభాష్‌బాబు ఆధ్వర్యంలో అపోలో డిమాండ్లతో కూడిన వినతి పత్రంను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సుభాష్ బాబు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల అంటే ఒకటి నుంచి ఐదు తరగతుల వరకు మోడల్ ప్రైమరీ పాఠశాల లేదా బేసిక్ ప్రైమరీ పాఠశాల కొనసాగాలని, ఆరు నుంచి పది తరగతుల వరకు లేదా 12వ తరగతి వరకు కొనసాగుతున్న పాఠశాలలు అదేవిధంగా కొనసాగాలని, ఉన్నత పాఠశాలలో తెలుగు మాధ్యమం కొనసాగాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఉండాలని ,ఉన్నత పాఠశాలలో 45 మంది విద్యార్థులు దాటితే రెండవ సెక్షన్ మంజూరు చేయాలని, ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరు ఏడు తరగతులు ఉంటే నలుగురు స్కూల్ అసిస్టెంట్లు మరియు 6, 7, 8 తరగతిలు ఉంటే ఆరు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు చేయాలని ఏపీటీఎఫ్ డిమాండ్ చేసింది.సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని, 2003 డిఎస్సి వారికి మెమో 57 ప్రాప్తికి ఓ పి ఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, పి ఆర్ సి కమిటీ నియమించి వెంటనే 30% ఐఆర్ ప్రకటించాలిని, పెండింగ్లో ఉన్న డి ఎలను, పెండింగ్ బకాయిలను విడుదలచేయాలని,సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఏపీటీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమం లో పలాస మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి. రామన్ నాయుడు, టి వి ఎస్ నారాయణ, వజ్రపు కొత్తూరు మండల ప్రధాన కార్యదర్శి కె వెంకటరావు, వివిధ మండలాల సబ్ కమిటీ సభ్యులు, ఏపీటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాలి

**-మహేంద్ర రైతు సంఘం డిమాండ్**

**మందస, మే 5(వార్త):** మందస మండలంలోని ఎంతో కాలంగా రైతులని వేధిస్తున్న సమస్యలను పరిష్కరించాలని మహేంద్ర రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు అధికారులకు వినతిపత్రం అందజేశారు. అధికారులకు అందించిన సమస్యలు ఇలా ఉన్నాయి. మందస మండలంలోని అన్ని గైర్లు పూర్తిగా పాడై పోయాయి. ఈ విషయమై అధికారులందరికీ పలుమార్లు తెలియపరచి, సమస్య పరిష్కరించమని అభ్యర్థించియున్నాము. అందువలన పంట పొలములకు నీటి సరఫరా జరుగక పోవుట చేత పంటలు పండించుటకు రైతులు చాలా అవస్థలు పడుతున్నారు. కావున పైవిషయములు పరిశీలించి ఎ.ఇ.తో ఎస్టిమేషన్ వేయించి అన్ని గైర్లు రిపేరు చేయించాలి. కళింగదళ, డబారుసింగి రిజర్వాయరుల మదుములు పోయినందున సదరు మదుములు రిపేరు చేయించవలసినదిగా మిక్కిలి వినయపూర్వకంగా కోరుతున్నాము. దామోదర్ సాగర్ కుడికాలువ, బెల్లుపటియా దోని, చిక్కిడిగాం మీద ఉన్న జంపరగాయి ఈ మూడు సమస్యలు పరిష్కరించి మాకు న్యాయం చేయాలి. డిమిరియా వద్ద నుండి కొత్తపల్లి వరకు దేశిబట్టి లో ఉన్న పూడికను



తొలగించవలసినదిగా కోరుతున్నాము. కొర్రాయి గేటు దగ్గర నుండి జెన్నాచెరువు వరకు ఉన్న కాలువలో ఉన్న గుర్రపు డెక్కను తొలగింవలసినదిగా కోరుతున్నాము. అన్ని చెరువులలో ఉన్న పూడికను తొలగించవలసినదిగా కోరుతున్నాము. మందస మండలంలో ఉన్న కాలువలన్నీ పూడికను తొలగించాలి. పశుసంపద ఉన్న రైతులకు మిని గోకులములు మంజూరు చేయాలి. వ్యవసాయ అధికారి గారి ద్వారా పచ్చి రొట్ట విత్తనాలు, ధాన్యము విత్తనాలు, రైతులకు కావలసిన వ్యవసాయ పనిముట్లు వచ్చేటట్లు ఏర్పాటు చేయగలందులకు మరియు గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రైతులకు ఉపయోగ పడే పనులు చేయించగలందులకు, మండలంలో రైతు పొలం ఎక్కడ ఉన్నా ఉపాధి హామీ పథకం వర్తించేటట్లు చేయించాలి. కార్యక్రమంలో అధ్యక్షుడు బెస్త కామేశ్వరరావు, సంఘం నాయకులు కొర్ల హేమరావు చౌదరి, శిస్టు బాపూజీ, జగన్నాథ బెహరలతో పాటు ధర్మార్పు వెంకటరావు ఉన్నారు.

## మోడల్ మార్కెట్ నిర్మాణానికి ప్రతిపాదనలు

**ఇచ్ఛాపురం, మే 5(వార్త):** మున్సిపాలిటీ డైలీ మార్కెట్ ని మోడల్ మార్కెట్ గా తీర్చి దిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు సుడా ఈ ఈ సుగుణాకర్ రావు అన్నారు. ఆయన మార్కెట్ ను పరిశీలించారు. ఇటీవలి మార్కెట్ కూలగొట్టేందు కు సింగిల్ టెండర్ డి పి అర్ ను కౌన్సిల్ ఆమోదించింది. ఇప్పటికే ఆంధ్రా యూనివర్సిటీ సాంకేతిక విభాగం సోయిల్ టెస్ట్ కూడా నిర్వహించారు. ఈ నేపథ్యంలో నిధులు మంజూరు కు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అలాగే సెంటర్ లైటింగ్ కోసం కూడా పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ రమేష్, ఏ ఈ అవినాష్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఆర్‌వోబీ సాధించిన ఎమ్మెల్యే శిరీషకు ధన్యవాదాలు



**పలాస, మే 5(వార్త):** తాళ్లభద్ర రైల్వే గేటు వద్ద పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ ఉత్తర్వులు వెలువరించడంతో వజ్రపుకొత్తూరు మండలంలోని టీడీపీ నాయకులు గేటు ప్రాంతాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్బంగా మీడియాతో మాట్లాడుతూ దశాబ్దాలుగా ఈ సమస్య వేధిస్తోందని, పలాస ఎమ్మెల్యే అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే అద్భుతాలు చేస్తున్నారని ప్రశంసించారు. పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు, బాసటగా నిలిచిన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సూరాడ మోహనరావు, బుల్లోజు శశిభూషణరావు, దాసరి జేజేరావు, సింగుపల్లి బాలకృష్ణ, కొమర భారతి, తదితరులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546